# The Department of Physiology, AIIMS, Bibinagar hosted the First National level virtual CME

The Department of Physiology, AIIMS, Bibinagar hosted the First National level virtual CME of AIIMS, Bibinagar, Hyderabad on 22nd Feb, 2021 under the aegis of Association of Physiologists of India (ASSOPI).

The CME provided an opportunity to over 370 delegates and also students of AIIMS, Bibinagar who joined online to interact on the topic of "GUT-Microbiome, Nutrition and its Impact on Physical and Mental well-being".

Hon. Director congratulated Dept of Physiology for organising such an academic event to enhance the knowledge and skills of the faculty and further expressed the need of strong integration between various departments of the institute to provide best clinical and patient services.

## వైద్య విద్యార్థులు పరిశోధనలో ముందుండాలి

- బీబీనగర్ ఎయిమ్స్ డైరెక్టర్ డాక్టర్ వికాస్ భాటియా



బీబీనగర్ ఎయిమ్స్‌లో నిర్వహించిన ఫిజియాలజీ విభాగం కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న భాటియా, తదితరులు

బీబీనగర్, న్యూస్‌టుడే: వైద్యవిద్య చదివే విద్యార్థులు చదువుతోపాటు పరిశోధనలో ముందుండాలని బీబీనగర్ ఎయిమ్స్ డైరెక్టర్ డాక్టర్ వికాస్ భాటియా అన్నారు. సోమవారం బీబీనగర్ ఎయిమ్స్ ఆసుపత్రిలోని ఫిజియాలజీ విభాగం ఆధ్వర్యంలో ఆన్‌లైన్ ద్వారా నిర్వహించిన 'నేషనల్ లెవల్ వర్చువల్ సీఎంఈ ఆఫ్ ఎయిమ్స్' కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ కాన్ఫరెన్స్ ద్వారా ఫిజియాలజీ విభాగంలో పనిచేస్తున్న అధ్యాపకులు మరిన్ని మెలకువలు నేర్చుకోవచ్చన్నారు. ఈ సందర్భంగా 'మంచి సూక్ష్మజీవి, పోషణ, శారీరక, మరియు మానసిక క్షేమం ప్రభావం' అనే అంశంపై ఆన్‌లైన్ సెమినార్ నిర్వహించారు. పుదుచ్చేరి జిప్‌మార్ డీన్ డాక్టర్ జీకే పాల్, కల్యాణి ఎయిమ్స్ డైరెక్టర్ డాక్టర్ రామ్‌జీ సింగ్, నాగ్‌పూర్ ఎయిమ్స్ డీన్ డాక్టర్ మృనాల్ పతక్, డాక్టర్ దేవరాజ్(ఐసీఎమ్ఆర్-ఎన్ఐఎన్-హైదరాబాద్), డాక్టర్ రోహన్‌రెడ్డి (గ్యాస్ట్రాలజిస్ట్, హైదరాబాద్), తదితరులు సంబంధిత అంశంపై పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో బీబీనగర్ ఎయిమ్స్ డీన్ నీరజ్ అగర్వాల్, ఏఎంఎస్ కల్యాణి, ఫిజియాలజీ డిపార్ట్‌మెంట్ హెడ్ డాక్టర్ నితిన్ అశోక్‌జాన్, ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.